ప్రజాశక్తి
శనివారం 2 ఆగస్టు 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్) సి హెచ్.సౌజన్య ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి అవసరమైన సంప్రదించండి.. ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తామన్నారు. మీరు ఇంత నిబద్ధత గా విధులు నిర్వర్తించారు అంటే దాని వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారని తెలిపారు.కార్యక్రమంలో నగర, రూరల్ డీఎస్పీ లు సింధు ప్రియ, గట్టమనేని శ్రీనివాసరావు, ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్రమోహన్, ఎఓ చంద్రమౌళి, ఆర్ఐ వెల్ఫేర్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మద్దిపాటి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు, మాజీ అధ్యక్షులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది ఉద్యోగ విరమణ పొందుతున్న అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు 'అన్నదాత' సుఖీభవ..!

- ◆1.95 లక్షల మంది రైతులు
- ◆రూ.131 కోట్లు ఖాతాల్లోకి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో నగదు పడనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి లాంఛనీయంగా ఒంగోలు జిల్లా దర్శిలో ప్రారంభించనున్నారు. గత ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకూ రూ. 13,500 ఖాతాల్లో జమ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకూ రూ. 20 వేల ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా తొలి విడతగా నేడు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనున్నారు. అన్ని నియోజకవర్గాల్లో నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ నేడు రైతు ఖాతాల్లో పడనుంది. ప్రభుత్వ తొలుత 3.98 లక్షల మందికి జిల్లాలో ఈ పథకం అమలు చేస్తుందని, అందుకు సంబంధించిన ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయ అధికారులు పదే పదే చెప్పారు. చివరిగా జిల్లా వ్యాప్తితంగా ఈ పథకం కింద కూటమి ప్రభుత్వం తొలి ఏడాది అన్నదాతకు ఇస్తుంది. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 20కి కలిపి జిల్లాలో అమలు చేస్తుంది. 2025-26కు సంబంధించి జిల్లా వ్యాప్తితంగా 1,95,866 మంది రైతుల ఖాతాల్లో ఒక్కో రైతుకు రూ 5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇందు కోసం రూ.97 కోట్ల 933 లక్షలు ఇస్తున్నారు. పిఎం కిసాన్ పథకం క్రింద ఒక్కో రైతుకు రూ.2 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇందు కోసం రూ.33 కోట్ల 67 లక్షలు ఖర్చు చేస్తున్నారు. మొత్తం జిల్లా వ్యాప్తితంగా అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ కలిపి రూ. 131 కోట్లు రైతుల ఖాతాల్లో పడనుంది. ఇది తొలి విడత మాత్రమే. మరో మూడు సార్లు మొత్తం రూ.20 వేల రైతులకు ప్రభుత్వం అందివ్వాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా ఈ పథకం అమలు చేస్తామని చెప్పినా కేవలం 1.95 లక్షల మందికి మాత్రమే అమలు చేస్తుంది.

రూ.131 కోట్లు రైతుల ఖాతాల్లో వేస్తాం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పేరుతో జిల్లా వ్యాప్తితంగా 1.95 లక్షల మందికి రూ. 131 కోట్లు ఖాతాల్లో వేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి తెలిపారు. ఇప్పటికే అనేక సార్లు రైతులతో వ్యవసాయ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ఈకేవైసీ చేయించారన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో నేడు ఉదయం నుంచి ఖాతాల్లో జమ చేస్తాం అన్నారు..

ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ తరఫున 2023-2025 విద్యాసంవత్సరాలలో సేవలందించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అందరికీ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె హజరతయ్య విద్యార్థులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బిపిఎల్ ఫ్యామిలీని దత్తత తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు :కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని కార్పొరేట్ ఆసుపత్రుల యజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "పి4" కార్యక్రమములో భాగముగా "బి పి ఎల్" ఫ్యామిలి ని దత్తత తీసుకొని "బంగారు కుటుంబం" గా తీర్చి దిద్దుటకు మార్గదర్శకం కావాలని డిఎంహెచ్ఓ డాక్టరు వి.సుజాత పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో కార్పొరేట్ ఆసుపత్రుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో డి ఎల్ ఏ టి ఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలి,ఎన్టీఆర్ వైద్య సేవ డి సి డాక్టర్ సుధీర్ కుమార్, డి ఎన్ ఎం ఓ డాక్టర్ బి సురేంద్ర, ఆసుపత్రుల యజమాన్యం/ ప్రతినిధులు పాల్గొన్నారు.

మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని రోడ్డుపై బైటాయింపు

ప్రజాశక్తి-వరికుంటపాడు

జాతీయ రహదారిపై బైటాయించిన గ్రామస్తులు

మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం, జంగం రెడ్డిపల్లి గ్రామస్తులు శుక్రవారం రోడ్డుపై బైటాయించారు. వివరాలమేరకు.. మండలం లోని జంగంరెడ్డిపల్లి మధ్య ఉన్న కొండ క్వాజ్ నిక్షేపాలను వెలికి తీసేందుకు గతేడాది నుంచి ఏర్పాట్లు చేస్తున్నారు. భాస్కర పురం సర్వేనెంబర్ 223 అండ్1 లలో 16.720 హెక్టార్లలో తెల్ల రాయి పనులకు గతంలో వాహనాలు పెట్టి అక్కడ క్వాజ్ తీయాలని ప్రయత్నాలు చేశారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్ 565 జాతీయ రహదారిపై భారీగా గ్రామస్తులు తరలొచ్చి మైనింగ్, జేఏసీ నేతలు ఆందోళన చేపట్టారు, రోడ్డుపై బైటాయించి నిరసనలు తెలుపుతూ మైనింగ్ వద్దు గ్రామమే ముద్దు, మైనింగ్ అనుమతులను రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని గ్రామస్తులకు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. గతంలో దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లకు వినతిపత్రాలు అందజేశామన్నారు. అధికారులకు మొరపెట్టుకున్న వారి బాధ ఎవరు అర్థం చేసుకోవడం లేదని కన్నీటి పర్యంత మయ్యారు. దాదాపుగా ఈ మైనింగ్ కారణంగా పంచాయతీలో 300 కుటుంబాలు ఊరు విడిచి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మైనింగ్ పనులకు సంబంధించి అనుమతులు నిలిపి వేసే వరకు తమ నిరసనలను ఏదొక విధంగా తెలియజేస్తామని గట్టిగా తెలిపారు.పోలీసులు సర్దిచెప్పి గ్రామస్తులను ఇళ్లకు పంపించారు.

ఉద్యమ కారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి-ఉలవపాడు

కరేడు బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరుగుతోన్న ఉద్యమాన్ని అణచడం కోసం, ప్రభుత్వ చర్యల్లో భాగంగా, రామకృష్ణాపురం ముగ్గురు గిరిజన మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు రోజులు రిమాండ్‌లో ఉండి బయటకు వచ్చిన, గిరిజన మహిళలు, మల్లవరపు లలిత కుమారి, మాని కల శిరీష, మానికల సుజాత,శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యుల మధ్య జరిగిన వివాదాన్ని ఆసరాగా చేసుకుని, ఈ ఉద్యమాన్ని నీరుగార్చడం కోసం, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై దుర్మార్గంగా అక్రమ కేసులు మోపడం సరైనది కాదన్నారు. అర్ధరాత్రి మహిళలను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లో ఉంచటం నేరమన్నారు. ఏకంగా 307 సెక్షన్ చరిత్రలో ఎవరు పెట్టలేదని, కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. బెదిరింపులతో దౌర్జన్యాలతో, అక్రమ కేసులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఈ ఉద్యమం మరింతగా ముందుకే పోతుందని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. వెంటనే కరేడు భూసేకరణను జరపకుండా విరమించుకొని డి నోటిఫికేషన్ విడుదల చేయాలని, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 30 పోలీస్ యాక్ట్ ఎత్తివేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భగత్ సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మల్లెల రమేష్, బాధిత మహిళలు, మల్లవరపు లలిత, మాణికల శిరీష, సుజాత, గ్రామస్తులు, కొమరగిరి వెంకటేశ్వర్లు, మల్లవరపు అంకమ్మరావు, వీసం సుజాత, కత్తి సుజాత, మాణికుల వెంకటేశ్వర్లు, మహేష్, పద్మ, యేసు రాణి పాల్గొన్నారు.

ఉద్యమకారులతో మాట్లాడుతున్న నాయకులు

పొగాకు వేలం కేంద్రాల్లో సందర్శన

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణంలోని 26, 27 పొగాకు వేలం కేంద్రాల్లో జరుగుతోన్న పొగాకు కొనుగోళ్లను బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. రైతులతో సంభాషించి ప్రస్తుత మార్కెట్ పరిస్థితి గురించి వివరించారు. రాబోయే పంట సీజన్ కోసం ఉత్పత్తి నియంత్రణ ప్రాముఖ్యత నాణ్యమైన పొగాకు ఉత్పత్తిలో ఆకుపచ్చ రొట్ట ఎరువు ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. ఆయన వెంట పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడపాటి బ్రహ్మయ్య, ఏ ఎస్ కిరణ్, రైతులు, తదితరులున్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :కొత్త పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు కూటమి ప్రభుత్వం శ్రీకా రం చుట్టినట్లు సర్పంచ్ అన్నం శారద పేర్కొన్నారు. మండలంలోని నరుకూరు పంచాయతీలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పథకం అమలు చే శారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను నిషేధించాలి:డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు:డ్రగ్స్ మాయలో పడి నేటి యువత తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని, మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలపట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై, ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం, తల్లిదండ్రులే కాదు మేము సైతం అంటూ డివైఎఫ్ఐ రూరల్ కమిటీ తన వంతు ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో యువతీ యువకుల ందరినీ సంఘటితం చేసి 'మాదకద్రవ్యాలను అరికడదాం.. సమాజాన్ని కాపాడుదాం' అంటూ నేటి ఉదయం 10 గంటలకు అయ్యప్పగుడి ప్రాంతం నుంచి వేదాయపాళెం వరకు డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసింది. ఈ ర్యాలీలో పోలీసు యంత్రాంగం సైతం పాల్గొని మాదకద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలు, ప్రమాదాల పట్ల అవగాహన కల్పించనున్నది. ఈ కార్యక్రమానికి కేరళ రాష్ట్ర ఎంపి ఏఏ రహీమ్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి యువత, స్వచ్ఛంద సంస్థలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ నాయకులు కట్టా సతీష్ కుమార్ పిలుపు నిచ్చారు. అదే విధంగా డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిరుద్యోగం.. యువతపై ప్రభావం అన్న అంశంపై సదస్సు నిర్వహిస్తున్నారు. యువతీ యువకులు, నిరుద్యోగులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

రాష్ట్రంలో వడ్డెరలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్రంలో వడ్డెరలకు రక్షణ కరువైపోయిందని ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుంజి దయాకర్ అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో మినీ బైపాస్ రోడ్ లో మహాత్మ జ్యోతిరావు పూలే బొమ్మ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా తలుపుల మండలం, పులి గుండ్ల పల్లి పంచాయతీ లో రాజనాలపల్లి గ్రామానికి చెందిన వల్లెపు నవీన్ గత పంచాయతీ ఎన్నికలలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సుగుణమ్మకు వ్యతిరేకంగా పనిచేశారని కారణంతో వేదింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ క్రమంలో ఇటీవల సర్పంచ్ సుగుణమ్మ పై ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడి , ఆమె మెడలోని బంగారు చైన్ తీసుకెళ్లగా ఈ వ్యవహారం అంతా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వల్లెపు నవీన్ అనే వ్యక్తి చేశాడంటూ తపుడు కేసు నమోదు చేయడం దారుణం.. దుర్మార్గమన్నారు. పోలీసులు చేత తప్పుడు కేసును రిజిస్టర్ చేయించి దొంగతనం కేసును ఒప్పుకోవాలని, లేకపోతే కుటుంబ సభ్యులందరిపై రకరకాల కేసులు బనాయించి జైలుకు పంపిస్తామంటు బెదిరింపుచర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎస్ఐ, సిఐలు బెదిరింపులకు తలొగ్గని వల్లెపు నవీన్‌ను రాత్రి అంతా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించి దాడికి పాల్పడటంతో ఆ బాదలు తట్టుకోలేక సెల్ఫీ తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. దీనికి కారణమైన సబ్ ఇన్స్పెక్టర్ ,ఇన్స్పెక్టర్ ల పై 306 ,302 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వారిని పోలీస్ శాఖ నుండి రిమూవ్ చేసి మరణించిన వడ్డెర యువకుడు వల్లపు నవీన్ కుటుంబ సభ్యులకు 50 లక్షలు పరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు రాష్ట్రంలో ఉన్న వడ్డెరలంతా ఏకధాటి పైకి వచ్చి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోటకొండ వెంకటేష్, బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుంజి దయాకర్

714 వితంతు పెన్షన్లు మంజూరు

ప్రజాశక్తి-లింగసముద్రం:ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం ఎపి అని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.మండల కేంద్రమైన లింగసముద్రంలోని సచివాలయం-1 పరిధిలో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా 714 వితంతు పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ హామీని పూర్తిగా అమలు చేయలేదని కానీ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ హామీలలో 90 శాతం హామీలను నెరవేర్చామని తెలియజేశారు.కార్యక్రమంలో ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు, పూరిమిట్ల గురునాథం, గాలంకి ప్రసాద్ అడపా రంగయ్య,అడపా నరసయ్య, పూరిమిట్ల బాలకోటయ్య, కూటమి నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



వైసిపి కార్యకర్తలపై దాడికి యత్నం

ప్రజాశక్తి-కోవూరు:వైసిపి కోవూరు మండల కార్యాలయం వద్ద శుక్రవారం తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. గురువారం నెల్లూరులో జరిగిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు ధన్యవాదాలు చెప్పేందుకు శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం జరుగుతోన్న సమయంలోనే బయట ఉద్రిక్తత మొదలైంది.ఈ ప్రెస్‌మీట్‌కు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి హాజరుకాబోతున్నారని తెలిసిన వెంటనే, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నేతృత్వంలో టీడీపీ మహిళా కార్యకర్తలను కార్యాలయం వైపు పంపినట్లు వైసిపి శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ఆ మహిళా కార్యకర్తలకు లోపల ప్రసన్నకుమార్ రెడ్డి ఉన్నాడా లేడా అనికూడా తెలియకుండానే ప్రసన్నకుమార్ రెడ్డి పై ఆరోపణలు చేశారు.ప్రసన్న కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి క్షమాపణ చెప్పాలి అంటూ పెద్ద సంఖ్యలో ఆందోళన చేపట్టారు.సమావేశం జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా దాదాపు 200 మంది మహిళలు పార్టీ కార్యాలయంవైపు దుసుకొచ్చారు. ప్రసన్నకుమార్ రెడ్డి ప్రశాంతిరెడ్డికి క్షమాపణ చెప్పాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. వెంటనే వైసిపి నాయకులు కోవూరు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

స్మార్ట్ మీటర్ల బిగించడం ప్రయివేటీకరణకు తొలిమెట్టు

ప్రజాశక్తి-నెల్లూరు:కూటమి ప్రభుత్వం విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని పరిశీలిస్తే విద్యుత్ సంస్థలన్నింటినీ ప్రయివేటీకరణ చేసేందుకు చేస్తున్న ప్రయత్నంలో తొలి అడుగే అని సిపిఎం నగరం పేర్కొంది. శుక్రవారం స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా , కరెంటు ఛార్జీలుతగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక 11 వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎదుట సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి సూర్యనారాయణ ప్రసంగించారు. స్మార్టు మీటర్లు బిగించడం వల్ల వినియోగదారులకు బిల్లులు తక్కువగా వస్తాయని, ఈ మీటర్లు బిగించినందుకు ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తిగా ఉచితంగా బిగిస్తామంటూ ప్రజలకు అవాస్తవాలు, అబద్ధాలు చెప్పి బిగించడం మంచిది కాదన్నారు. ప్రజలు ఇళ్ల వద్ద లేని సమయంలో గోడలు దూకి మరీ ఇటువంటి చర్యలకు కూటమి ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. గతంలో టిడిపి ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో, ఎన్నికల ప్రచార సభల్లో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇద్దరు స్మార్టు మీటర్లు ప్రజల నెత్తిమీద గుదిబండలాంటివని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం రకరకాల పేర్లతో విద్యుత్తు బిల్లుల్లో ఛార్జీలు వసూళ్లు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. మొండిగా,దౌర్జన్యంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తే కమ్యూనిస్టులుగా ప్రజలతో కలిసి అడ్డుకుంటామని తెలిపారు.ధర్నా అనంతరం కరెంట్ ఆఫీస్ లోని లైన్ ఇన్స్పెక్టర్ ఐ.వెంకటేశ్వర్లు రెడ్డికి వినతిపత్రం సమర్పించి స్మార్ట్ మీటర్ల బిగిస్తే అడ్డుకుంటామని సిపిఎం నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు ఆవుల పెంచలయ్య,బీపీ నరసింహ, శాఖ కార్యదర్శులు గోతం మురళి, ఎన్. ఆదిలక్ష్మి, మట్టిపాటి శ్రీనివాసులు, ఐద్వా జిల్లా అధ్యక్షులు టి. శివకుమారి, స్థానిక సిపిఎం నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

ఎల్.ఆర్.ఎస్ పథకం సద్వినియోగం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్:అనధికార లేఅవుట్ లో ప్లాట్ల యజమానులకు చట్టబద్ధహక్కులు కల్పించే ఎల్.ఆర్.ఎస్ పథకం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, ఎల్టిపీలు, బిల్డర్లు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ హిమబిందు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరేడు మహిళా రైతులకు బుర్రా భరోసా..

ప్రజాశక్తి -ఉలవపాడు:కూటమి ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరిగిన ఘర్షణలో అక్రమ కేసులు బనాయించి జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చిన కరేడుకు చెందిన ముగ్గురు గిరిజన మహిళా రైతులైన మానికల. శిరీషా, కత్తి లలితమ్మ,మానికల సుజాత లను శుక్రవారం రామకృష్ణాపురంలో వారి స్వగృహంలో మాజీ ఎంఎల్‌ఎ బుర్రా మధుసూదన్‌యాదవ్ కలిశారు. వైసిపికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో కేశవరపు. జాలిరెడ్డి, సీతారెడ్డి, నన్నం పోతురాజు, చేవూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవయవ దానంపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :అవయవ దానం చేయడం వల్ల ఎనిమిది మందికి పునర్జన్మ లభిస్తుందని జీవన్ దాన్ ఏపీ చైర్మన్ డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని డాక్టర్ శుభం కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం సాయంత్రం అవయవ దానం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అవయవ దానంపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం నెల్లూరు అపోలో హాస్పిటల్ లో అవగాహన క్యాంపు ఉంటుందని ఈ సందర్భంగా బ్రెయిన్ డెడ్ అంటే ఏమిటి అవయవ దానాన్ని చట్టబద్ధంగా ఏవిధంగా చేయాలి అనే అంశాలను వివరిస్తారన్నారు. మూడవ తేదీ నేషనల్ ఆర్గాన్ డొనేషన్ డే ను పురస్కరించుకొని స్థానిక విఆర్‌సి సెంటర్ నుంచి ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నగరంలో ని జిజిహెచ్ లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్లు

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

ప్రజాశక్తి-లింగసముద్రం: అభివృద్ధి సంక్షేమం సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు తెలిపారు. లింగసముద్రం పంచాయతీలోని ఎస్టీ కాలనీలో శుక్రవారం ఉదయం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయటం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు ఘన స్వాగతం పలికారు.

అందుబాటులో సచివాలయ కార్యదర్శులు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్:నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాలలో విధుల నిర్వహణ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కమిషనర్ వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు.స్థానిక 32/2 ఎన్.బి.టి కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ వై.ఓ నందన్ ఆకస్మిక తనిఖీ చేశారు. హౌసింగ్ నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలనితెలిపారు.

ఐఐటిలకు పోటీగా ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థికి రూ.7.5 లక్షల ప్యాకేజీ

ప్రజాశక్తి-కందుకూరు:ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల 2025 బ్యాచ్‌కు చెందిన విద్యార్థి పి.ప్రసాద్ ప్రముఖ మల్టీ నేషనల్ టెక్నాలజీ సంస్థ తేజస్ నెట్‌వర్క్స్‌లో రూ.7.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగావకాశం పొందాడు. సాధారణంగా ఐఐటీలు, ఎన్ఐటీలు వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థల విద్యార్థులను మాత్రమే ఎంపిక చేసుకునే ఈ సంస్థలో ప్రైవేట్ కళాశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణం. కాలేజీలో అందించిన శిక్షణ, మెంటరింగ్, మాక్ ఇంటర్వ్యూలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు అతడిని ఈ స్థాయికి చేర్చాయి.ఈ సందర్భంగా కళాశాల కారస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయి కంపెనీలో ఈ స్థాయి ప్లేస్‌మెంట్ కళాశాల ప్రతిష్టను, విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నదని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్స్ విజయవంతంగా సాగేందుకు కళాశాల ట్రెజరర్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అందించిన మద్దతును ప్రత్యేకంగా గుర్తుచేశారు.ప్రిన్సిపల్ డాక్టర్ చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ కాలేజీలో అందించే శాస్త్రీయ శిక్షణ, పరిశోధన దక్పథం, సాంకేతిక పరిజ్ఞానం వల్లే ఈ రికార్డు స్థాయి ఉద్యోగం సాధ్యమైందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం, ధైర్యం, నెట్‌వర్కింగ్ సామర్థ్యాన్ని తీర్చిదిద్దడంలో కళాశాల పాత్ర కీలకమని అన్నారు.వైస్ ప్రిన్సిపల్ వి. హరి బాబు మాట్లాడుతూ ఈ విజయంతో ఇతర విద్యార్థులకు ప్రేరణ లభించనుందన్నారు. ఇది వ్యక్తిగత ఘనత మాత్రమే కాకుండా బోధనా సిబ్బంది, అభిప్రాయపడ్డారు.కళాశాల పరిశోధన , అభివద్ధి విభాగాధిపతి డాక్టర్ ఎం. లక్ష్మణరావు, అకడమిక్ ఇన్చార్జ్ షేక్ మీరావలి, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ కె. సుబ్బారెడ్డి, కె. మోహన్ రావు, ఎం.ఎం. రాయుడు, అన్ని శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పీ. ప్రసాద్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.

బనకచర్ల ప్రాజెక్టుపై ద్వేషమెందుకో.?

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : బనక చర్ల ప్రాజెక్టు విషయంలో హరిష్‌రావుకు అంత ద్వేషమెందుకని ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సముద్రంలో వథాగా కలిసిపోయే 3 వేల టీఎంసీల్లో 200 టీఎంసీలు వాడుకుంటామంటే అభ్యంతరాలా ఎందుకు చేస్తున్నారని లోకేష్ బాబు ఏం తప్పు మాట్లాడారని హరీష్ రావు అక్కసువెళ్లగక్కుతున్నారు. ఏపీ ప్రజలను పాకిస్థాన్ తీవ్రవాదులుగా భావించొద్దని హితవు చెప్పారు.

నిరూపిస్తే రూ.950 కోట్లు ఇచ్చేస్తా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం , కొందరు తనపై అసత్య ప్రచారం చేస్తుందని, తన ఆస్తులు బయట పెడితే తన ఆస్తులుంటే రూ 950 కోట్లు ప్రభుత్వానికి ఇస్తేస్తానని మాజీ మంత్రి పి. అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 463 / 2022
O.S.No.140 / 2018
కాకుమాని తిరుపతయ్య - పిటిషనరు / వాది
వర్సెస్
1. కాకుమాని లక్ష్మయ్య (డైడ్)
& వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
నోటీసు
టు,
కాకుమాని శివకుమార్, తండ్రి లేట్ లక్ష్మయ్య,
గుర్రంవారిపాలెం, కందుకూరు టౌన్,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
పై నెంబర్ దావాలోని పిటిషన్‌లో మీరు ప్రతివాది / రెస్పాండెంట్‌గా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాదులు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను, పిటిషన్‌ను తే05-08-2025ది కి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 05-08-2025
ఇట్లు
సి.హెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 464 / 2022
O.S.No.140 / 2018
కాకుమాని తిరుపతయ్య - పిటిషనరు / వాది
వర్సెస్
1. కాకుమాని లక్ష్మయ్య (డైడ్)
& వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
నోటీసు
టు,
కాకుమాని శివకుమార్, తండ్రి లేట్ లక్ష్మయ్య,
గుర్రంవారిపాలెం, కందుకూరు టౌన్,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
పై నెంబర్ దావాలోని పిటిషన్‌లో మీరు ప్రతివాది / రెస్పాండెంట్‌గా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాదులు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను, పిటిషన్‌ను తే05-08-2025ది కి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 05-08-2025
ఇట్లు
సి.హెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 465 / 2022
O.S.No.140 / 2018
కాకుమాని తిరుపతయ్య - పిటిషనరు / వాది
వర్సెస్
1. కాకుమాని లక్ష్మయ్య (డైడ్)
& వగైరా - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
నోటీసు
టు,
కాకుమాని శివకుమార్, తండ్రి లేట్ లక్ష్మయ్య,
గుర్రంవారిపాలెం, కందుకూరు టౌన్,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
పై నెంబర్ దావాలోని పిటిషన్‌లో మీరు ప్రతివాది / రెస్పాండెంట్‌గా ఉన్నారు. మీరు పై కోర్టు నుండి అనేక సార్లు వాదులు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున శ్రీ కోర్టు వారు ఈ నోటీసును పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియచేయమని ఉత్తర్వులు వేసి, పై నెంబర్ దావాను, పిటిషన్‌ను తే05-08-2025ది కి వాయిదా వేసియున్నారు. కావున ఆ దినము ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది: 05-08-2025
ఇట్లు
సి.హెచ్. హరికృష్ణ
న్యాయవాది, కందుకూరు.

మెట్టప్రాంతంలో ఉద్యోగాల కల్పనే లక్ష్యం

జాబ్‌మేళాను ప్రారంభిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మెట్టప్రాంత నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తును అందించి, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యంగా మెగా జాబ్‌మేళా నిర్వహించామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి ఆనం సారథ్యంలో మెగా జాబ్‌మేళాను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుంట్రా సతీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలనతో జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ కంపెనీల చుట్టూ తిరగడం కాకుండా కంపెనీలే మన ముందుకొచ్చి ఉద్యోగాలిచ్చేలా మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టామని, ఇంతటి గొప్ప సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంతపెద్ద జాబ్‌మేళా గతంలో ఎప్పుడూ జరగలేదని, ఆత్మకూరు చరిత్రలో నిలిచేలా మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండురోజుల పాటు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. సుమారు 90కి పైగా రాష్ట్ర, జాతీయ స్థాయి కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయని, సుమారు 3వేలకు పైగా యువతీ యువకులు రిజిస్ట్రేషన్లు చేసుకుని జాబ్‌మేళాలో పాల్గొంటున్నారని తెలిపారు. మెట్టప్రాంత నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్ కోసం గుంట్రా సతీష్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో, కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని ఇంతపెద్దఎత్తున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబ్‌మేళాకు విచ్చేసిన ప్రతిఒక్కరికీ ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా మంత్రి ఆనం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుంట్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆనం గొప్ప సంకల్పంతో ఈ జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టారన్నారు. పదేపదే జాబ్‌మేళాపై తనతో మాట్లాడుతూ ఎక్కువ కంపెనీలు వచ్చేలా కృషిచేశారని, అధికారులు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించి, అందరిని సమన్వయం చేసుకుంటూ అన్నీ తానై ముందుకు నడిపించారన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు నిర్వహించిన పలు జాబ్‌మేళాల్లో దాదాపు 2వేల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. వచ్చిన ఉద్యోగంలో చేరి మంచి ప్రావీణ్యం సంపాదిస్తే కొద్దికాలంలోనే ఉన్నత స్థితికి చేరవచ్చు న్నారు. కార్యక్రమంలో ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, ఎపి ఇన్ ల్యాండ్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్, ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి, ఎన్‌డిసిసి బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఆర్‌డిఒ పావని, తహశీల్దార్ పద్మజ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం



కరపత్రాలు అందజేస్తున్న సిపిఎం నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు బిగిస్తే జరిగే నష్టాలపై సిపిఎం నాయకులు మహిళలకు అవగాహన కల్పించారు. బుచ్చిరెడ్డిపాలెం జొన్నవాడ సెంటర్ కామాక్షి కాలనీలో స్మార్ట్ మీటర్లపై శుక్రవారం పోరుబాట కార్యక్రమం పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో గత నాలుగు రోజులుగా దేవాంగపాలెం, కాశీపాలెం, బాలకృష్ణనగర్ గిరిజన కాలనీ పలు ప్రాంతాలలో స్మార్ట్ మీటర్లపై మహిళలకు అవగాహన కల్పిస్తే వారిలో మంచి స్పందన వచ్చిందని ఆయన తెలిపారు. ప్రయివేట్ కంపెనీ వారు వచ్చి స్మార్ట్ మీటర్లను అమరుస్తుంటే సిపిఎం నాయకులు అడ్డుకొని తిరిగి పంపించామని అలాగే మీరు కూడా వారిని అడ్డుకోవాలన్నారు. విద్యాశాఖ మంత్రి స్మార్ట్ మీటర్లపై వ్యతిరేకం రావడం గమనించి ప్రజలు ఒప్పుకుంటేనే వాటిని బిగించమని లేకుంటే ప్రస్తుతానికి ఆపేయండి అని ఆయన చెప్పిన ఆదాని కంపెనీ వారు పెడచెవిన పెట్టి స్మార్ట్ మీటర్లను అమర్చేందుకు సిద్ధపడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై త్వరలో మరింత భారం మోపుతుందన్నారు. 4వతేదీ మండల సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో దామరమడుగు, రేబాల గ్రామాలలో సబ్‌స్టేషన్ల వద్ద స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో ప్రజల పాల్గొనాలని సిపిఎం తరపున ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె జానీబాషా, ఎస్కే మునీర్ బాషా, అహ్మద్ బాషా, ఖాదర్ బాషా, సుబ్బారావు పాల్గొన్నారు.

జగన్‌ది విపరీత ధోరణి : మంత్రి ఆనం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గత సాధారణ ఎన్నికల్లో ప్రజలు తనను ఓడించారని అక్కసుతో మానసిక ఒత్తిడికి గురై క్రిమినల్ రాజకీయ నాయకుడిగా మారాడని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ 40యేళ్ల ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నా అనేక ముఖ్యమంత్రులతో కలిసి పని చేశానని, ప్రస్తుతం విపరీత పద్ధతుల్లో వైసిపి రాజకీయం నడుస్తుందన్నారు. ఎప్పుడూ చూడని విపత్కర, విపరీతమైన పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయన్నారు. అనైతిక దిగజారిన వైసిపి నాయకులు చేసే నీచ రాజకీయాలు దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పాత్ర చూస్తే నీచంగా ఉందన్నారు. స్వార్థం అధికార దుర్వినియోగం చేసిన పార్టీగా ప్రజల్లో గుర్తింపు పొందిందన్నారు. ఒకప్పుడు సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రతిపక్ష పాత్ర ఉండేదని, రాజకీయ సేవ కోసమే పని చేయాలన్నారు. డాక్టర్ నందమూరి తారక రామారావు, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, చంద్రబాబు నాయుడు మంత్రివర్గాలలో పనిచేసిన తనకు వారందరూ ప్రజాసేవే లక్ష్యంగా పని చేశారన్నారు. అయితే జగన్ రెడ్డి పోకడ వికృత చేష్టలతో తారాస్థాయికి చేరిందన్నారు. ముఖ్యమంత్రి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలను భయపెట్టి తన గుప్పిట్లోకి తీసుకొని అధికారంలోకి రావాలని ధోరణి కనిపిస్తుందన్నారు. జగన్ ప్రతిపక్ష నాయకుడా రౌడీ గుండాలకు గంజాయి గ్రూపులకు నాయకుడా అని అర్థం కావడంలేదని ఎద్దేవాచేశారు. మహిళాశక్తిని కించపరిచేలా నీచంగా మాట్లాడుతున్నారని, మహిళాశక్తి తగిన బుద్ధి చెబుతుందని, ఓటమి మరోవైపు ఏదో తెలియని భయంతో జగన్‌లో ఉందని దాంతో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. వైసిపిలో ఉన్న మంచి నాయకులు ఆ పార్టీని వీడాలని హితవు పలికారు.

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని జగదేవిపేట అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలతలకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సి.హెచ్. సుధాకర్ రావు విచ్చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సతీష్ బాబు, హెల్త్ అసిస్టెంట్ మాధవ్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆగస్టు ఒకటవ తేదీ నుండి ఏడో తేదీ వరకు మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని సిడిపిఒ సునీత తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గుడినరవ గ్రామంలో ఏఎన్ఎం ఆశ అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులు, చిన్నారుల తల్లులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : తల్లిపాలు బిడ్డలకు అత్యంత శ్రేష్ఠమని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపిఒ పి.సునీలత, అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అస్మా పేర్కొన్నారు. శుక్రవారం సుందరనగర్ అంగన్‌వాడీకేంద్రంలో కార్యకర్త పి.రాధ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు సుధాకర్, పార్వతమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.రాధ, భవాని, సునీత, సుధారాణి, రమణమ్మ, పద్మ, జి.సుప్రజ, దొరసానమ్మ, ఆశా కార్యకర్తలు పద్మజ, వరలక్ష్మి, పలువురు గర్భిణులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : తల్లిముర్రుపాలు అమృతంతో సమానమని కావలి డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని బాలకృష్ణారెడ్డి నగర్ అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం "ప్రపంచ తల్లిపాల వారోత్సవాల"ను మాలకొండారెడ్డి ప్రారంభించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సుభాషిణి మాట్లాడుతూ తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి తల్లి జన్మనిచ్చిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు, అలాగే తల్లిపాలను ఇవ్వడం ద్వారా బిడ్డలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కామేశ్వరి, అనిత, తుమ్మల వెంకటకృష్ణ, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : పాతదేవరాయపల్లి ఎస్‌సికాలనీలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ పద్మావతి ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్ శారదమ్మ, అంగన్‌వాడీ వర్కర్ పెంచలమ్మ, ఎఎనఎం, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి బిట్రగుంట : తల్లి పాలు బిడ్డకు ఔషధం వంటిదని కావలి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.హైమావతి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల దినోత్సవ సందర్భంగా బోగోలు మండలం గొల్లపాలెం, రాజా వీధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని కోవూరుపల్లి ప్రాథమిక ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు పాల్గొన్నారు.

వర్ల రామయ్యకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కలిగిరి : వర్ల రామయ్య పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ విజయవాడలోని వర్ల రామయ్య నివాసంలో శుక్రవారం జరిగిన జన్మదిన వేడుకలో ఉదయగిరి నియోజకవర్గం ఎస్‌సిసెల్ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు స్వర్ణ కొండయ్య, ఉదయగిరి నియోజకవర్గం టిడిపి ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి సుధీర్ బాబు, సీతారాంపురం మండలం ఎస్‌సి సెల్ అధ్యక్షులు విజయ్, గంగ పట్ల హజరత్, తిరుపాల్, చిన్నా, రొద్ద మహేష్, తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత గ్రామాలుగా మార్చుతాం..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పల్లెలను చెత్త రహిత గ్రామాలుగా మార్చుకునేందుకు ప్రతిఒక్కరూ చొరవ తీసుకోవాలని డిపిఒ పుట్టా రమణయ్య కోరారు. మండలంలోని మినగల్లు గ్రామంలో శుక్రవారం ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెత్తను నివారించేందుకు ప్రతిఒక్కరూ చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, వార్డు సభ్యులు రాజారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నివాసులు డి.ప్రేమ్‌క్రిష్ణ – కె.సాయి యశస్వి దంపతుల కుమారుడు చిరంజీవి డి.ధ్రువాన్స్ అద్విక్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దాతలు డి ప్రేమ్ క్రిష్ణ – కె.సాయి యశస్వి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థుల మధ్య ధ్రువాన్స్ అద్విక్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కావలి : తలసేమియా బాధిత చిన్నారులకు కావలి రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు అమోఘమని కావలి మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, ఆర్య వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర కార్యదర్శి తటవర్తి రమేష్ బాబు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ పాలక మండలి ఆహ్వానం మేరకు శుక్రవారం ఆయన కావలి రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్‌ను, చెన్నై ఆర్యవైశ్య నాయకులు టంగుటూరి సురేష్‌తో కలసి సందర్శించారు. అనంతరం ఆయన తలసేమియా కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ టి రమ్యలతో సమావేశమై, కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, తలసేమియా కమిటీ సభ్యులు కల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు బెంచీలు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఇబ్రహీంపేట మసీదులకు స్థానిక టిడిపి నాయకులు, 9వ క్లస్టర్ ఇంచార్జ్ ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి సిమెంట్ బల్లలను బహుకరించారు. పిహెచ్‌సిలో రోగుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రికి సిమెంటు బల్లలను బహూకరించిన దాత రామ్మోహన్ రెడ్డికి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.రంగయ్య, బూత్ కన్వీనర్ బి.శేషగిరి, సీనయ్య, భాస్కర్, తదితరులు ఉన్నారు.

గ్రామాలలో జెడ్‌పి సిఇఒ పరిశీలన

ప్రజాశక్తి-సీతారాంపురం : మండల పరిధిలోని శుక్రవారం పలు గ్రామాలను శుక్రవారం జెడ్‌పి సిఇఒ మోహన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన పారిశుధ్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పొడి చెత్త తడి చెత్త కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సాయి ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ రఘునాథ్ రెడ్డి, మల్లికార్జున, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణం 20వ వార్డులో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జి.సతీష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌లతో కలసి మంత్రి ఆనం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, ఎపి ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఆథారిటీ బోర్డు చైర్మన్ డాక్టర్ జె.శివప్రసాద్, ఆర్‌డిఒ పావని, పలువురు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రజల ప్రభుత్వం టిడిపి అని టిడిపి యువనాయకులు దొడ్ల మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుడితిపాలెం గ్రామంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను టిడిపి నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కుడితిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పాని శ్రీనివాసులు, షేక్ ఇస్మాయిల్, వలుమూడి చెన్నయ్య, దొడ్ల పెంచలయ్య, గుమ్మడి పరంధామయ్య, దొడ్ల కృష్ణయ్య, ఈరి ప్రవీణ్, సూరి సుధీర్, అల్లాభక్షు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.4వేల పెన్షన్‌తో గడపగడపలు అవ్వ తాతలు మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని దాసరపల్లి మాజీ సర్పంచ్ సయ్యద్ జామ్రూద్ జాఫర్ మోహిద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని అప్పసముద్రంలో ఎంపిడిఒ అప్పాజీతో ఆయన కలిసి ఇంటింటా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌ను అందజేశారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు టిడిపి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి సూచనల మేరకు శుక్రవారం బోగోలు మండలానికి మంజూరైన నూతన ఫించన్లను మాలేపాటి చేతుల మీదుగా పంపిణీ చేశారు. బోగోలులో ఏపూరి ఇజ్రాయిల్ ఇటీవల మరణించగా ఆయన భార్యకు నూతనంగా మంజూరైన ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ నగదును మాలేపాటి నాగేశ్వరరావు చేతుల మీదుగా కోటేశ్వరమ్మకు అందజేశారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ బాబు, ఎంపిటిసి చిలకా జానకిరామయ్య, పంచాయతీ కార్యదర్శి గుడిపల్లి జాలయ్య, టిడిపి సీనియర్ నాయకులు కోడూరి వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు బంకా జయరాజ్, సచివాలయ సిబ్బంది రాము పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారాంపురం : మండలంలోని పలు గ్రామాల పింఛన్‌దారులు సుపరిపాలనలో పెన్షన్ పంపిణీ సుభిక్షమని తెలిపారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు స్థానిక ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, మండల కోఆర్డినేటర్ చింతల శీను ఆదేశాల మేరకు ఈరోజు ప్రతి గ్రామంలోని టిడిపి కార్యకర్తలు పెన్షన్ పంపిణీలలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు విక్కీ, జనసేన నాయకుడు కాశీ రావు, రాజా, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ సూచనల మేరకు శుక్రవారం ఉదయం 6 గంటల నుండి కలిగిరి పంచాయతీలో ఎన్‌టిఆర్ పెన్షన్‌లో, కొత్తగా వచ్చిన సామూహిక పెన్షన్లు కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా జిరావారిపాలెం, కలిగిరి, వెంకన్నపాలెం అర్హత కలిగిన వారికి పెన్షన్లు అందజేశారు. టిడిపి మండల కన్వీనర్ బిజ్జం వెంకట కృష్ణా రెడ్డి, నాయకులు కొండపల్లి వెంకట్రావు, కొప్పోలు కొండలరావు, కొండపల్లి వెంకటేశ్వర్లు, పేరం నాగిరెడ్డి నిస్సంకర సురేష్, జిర్రా అంకిరెడ్డి చల్లా వెంకీ, పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : ఉదయగిరి నియోజకవర్గానికి 696 స్పౌజ్ పెన్షన్లు మంజూరైనట్లు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ తెలిపారు. శుక్రవారం దుత్తలూరు మండలం ఏసీకాలనీలో స్పౌజ్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ పాల్గొని అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు పింఛన్ పంపిణీ చేశారు. మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం, మాజీ మండల కన్వీనర్ ఉండేలా గురవారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శ్రీకూర్తి రవీంద్రబాబు, పాముల సుబ్బరాయుడు, చిదర్ల మల్లికార్జున, ఎస్‌సిసెల్ అధ్యక్షులు యనమల చిన్న అన్నపురెడ్డి, వెంగళరెడ్డి, శనివారపు వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం కావలి పట్టణం 18వవార్డు, బాలకృష్ణారెడ్డి నగర్‌లలో ఎన్.టి.ఆర్. భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వితంతు పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, డి.ఇ. సాయిరామ్, టిడిపి నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, శానం హరి, హజరత్, అమీర్ ఖాన్, ఏగూరు చంద్ర శేఖర్, జగన్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మళ్ళదిబ్బ – గాంధీ గిరిజన సంఘంలో ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఇంటిటికెళ్ళి పెన్షన్ల పంపిణీ చేపట్టారు. ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కోవూరు టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, తిరుమూర్ అశోక్ రెడ్డి, ఎంపిటిసి యధలపూడి నాగరాజు, టిడిపి బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం తుమ్మలపెంట విద్యుత్ సబ్ స్టేషన్‌లో జులై 29న రాత్రి 11 గంటల 40 నిమిషాలకు జరిగిన అగ్ని ప్రమాదంలో సబ్ స్టేషన్‌లోనే 8 ఎం.వి.ఎ. ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా కాలిపోవడంతో తుమ్మల పెంట పరిసర ప్రాంతాలైన రాముడు పాలెం, కొత్త సత్రం, పువ్వుల దరువు, మామిళ్ల దరువు, పెద్ద నట్టు, చిన్న నట్టు తదితర గ్రామాలన్నీ కూడా అంధకారమైనవి. దానిలో భాగంగా కావలి నియోజకవర్గ ఎంఎల్‌ఎ దగ్గుమాటి వెంకట కృష్ణా రెడ్డిసహకారంతో ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోష్ రావు ఆదేశాలతో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయన్ పర్యవేక్షణలో కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.బెనర్జీ, ట్రాన్స్‌ఫార్మర్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ సహకారంతో కావలి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కావలి రూరల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నిరంతర కృషి పట్టుదలతో పగలు రాత్రి తేడా లేకుండా 60మంది ఆపరేషన్ సిబ్బంది శ్రమతో 36 గంటల లోపల గురువారం రాత్రి మళ్లీ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించి సరఫరాను పునర్ధరించడం జరిగిందని రూరల్ ఎ.ఇ.ఇ. చేజర్ల శ్రీనివాసులురెడ్డి తెలిపారు. దాంతో తుమ్మలపెంట చుట్టుపక్కల గ్రామాల ఆక్వా రైతులు, గ్రామాల ప్రజలు అధికారులు అందరిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

ఆరోగ్య కేంద్రంలో సేవలు నిల్..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు 24 గంటల పాటు వైద్య సేవలు అందించాల్సి ఉండగా శుక్రవారం సిపిఎం నేత సయ్యద్ అస్లాం బీపీ మాత్రల కోసం స్థానిక వైద్య కేంద్రంలోకి వెళ్ళగా సుమారు ఐదు గంటల 30 నిమిషాల సమయంలో ఎవరూ లేకపోవడంతో తిరిగి ఇంటికి చేరుకోవడం జరిగింది. అనంతరం మీడియా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ గత పది రోజుల క్రితం హాస్పిటల్‌కు వెళ్ళినప్పుడు ఇదే పరిస్థితి నెలకొనిందని మళ్లీ శుక్రవారం ఇలాగే హాస్పిటల్లో మూసివేసి ఉందని, గత సంవత్సర కాలం నుంచి ఈ హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బంది గొడవలు పడి ఎఎస్‌పేట ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందించకపోవడం జరిగింది. మళ్లీ ఇప్పుడు కూడా హాస్పిటల్లో ఎవరు లేకుండా ఉండటం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు.

V Judge
Before the Motor Accident Claims Tribubal at Chennai
M.C.O.P.No. 1371 of 2025
1. Yelakacharla Usha Rani
2. Yelakacharla Penchalamma
3. Yelakacharla Venkataiah
... Petitioners
Versus
1. Thunam Krishna
2. The New India Assurance Co. Ltd.,
... Respondents

Notice to 1st Respondent

Thunam Krishna,
S/o **Thunam Pothuraju,**
No.2/57, Main Road,
Jaggayyapeta, Jaggayapeth,
Andhra Pradesh - 521 175.

Sri,
Please take notice that the above case has been posted to **11.09.2025** for your appearance, appear in person or through your pleader, failing which the matter will be decided in your absence.

Mr. M.PACHAIYAPPAN
Counsel for Petitioner
Cell: 94442 98773

గండిపాలెం పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : గండిపాలెం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారులు తోట శ్రీనివాసులు, టి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. అందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండిపాలెం మెయిన్ పాఠశాలను తనిఖీ చేసి వారు మాట్లాడుతూ అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలించి బోధనోపకరణ సామాగ్రిని వినియోగిస్తూ విద్యార్థులకు బోధన చేయాలన్నారు. విద్యార్థులు త్వరగా అవగాహన చేసుకునేందుకు వారిలో అంతర్గత సామర్థ్యాలు నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపి పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించారు. అనంతరం రెడ్డిబత్తిన పరంధామయ్య సంవత్సరికం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన శుభ్‌దిన్ భోజన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ గాజుల షాహిదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం టిడిపి

ప్రజాశక్తి-బిట్రగుంట : ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని బోగోలు పంచాయతీ ఇన్‌ఛార్జ్, నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు అన్నారు. సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బోగోలు పంచాయతీలోని కుమ్మరి వీధిలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యువత నాయకులు కోచిపాతల సంజయ్, వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాకా, పుచ్చకాయల రమేష్, విక్కీ, నాయకులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట : విజయవాడ డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్లోని ఉన్న స్టేషన్ సూపరింటెండెంట్ కార్యాలయం, క్రూ కంట్రోల్ కార్యాలయం, గార్డ్స్ రన్నింగ్ రూమ్ కార్యాలయాలను విజయవాడ డివిజనల్ ఎడిఆర్ఎం శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించి అధికారులతో మాట్లాడారు. స్టేషన్ సూపరింటెండెంట్ మురళి, స్టేషన్ ఇన్‌ఛార్జ్ మోహన్, ఐఒడబ్ల్యూ అధికారి రమేష్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

లేఅవుట్‌లను క్రమబద్ధీకరించాలి

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘం పరిధిలోని అనధికారిక లే–అవుట్లను క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్. స్కీమును ప్రవేశపెట్టినందున శుక్రవారం కావలి పురపాలక సంఘ టౌన్‌ప్లానింగ్ విభాగం అధిపతి వివేకానంద, 28 సచివాలయాల వార్డు ప్లానింగ్ సెక్రటరీలతో కావలి పురపాలక సంఘ కమీషనర్ జి. శ్రావణ్ కుమార్ తానా ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ అనధికారిక లే–అవుట్లను గుర్తించి, త్వరితగతిన వాటిని క్రమబద్ధీకరణ చేయించవలసినదిగా తగు కార్యాచరణ రూపొందించ వలసినదిగా ఆదేశాలు జారీచేశారు.

ఎంపిటిసి ఎన్నికకు మూడు నామినేషన్లు

ప్రజాశక్తి-విడవలూరు : మండల కేంద్రమైన విడవలూరు బిట్ వన్ ఎంపిటిసి ఎన్నికకు మూడు నామినేషన్లు సేకరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.మోహన్ రావు తెలిపారు. శుక్రవారం ఐదు గంటల వరకు నామినేషన్లో స్వీకరించినట్లు ఆయన తెలిపారు. చలంచర్ల కామేశ్వరమ్మ 2 నామినేషన్లు వేయగా కానూరు ప్రవళిక ఒక నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు. నేడు పరిశీలన ఎంపీటీసీ ఎన్నికకు వచ్చిన నామినేషన్లను శనివారం పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

మహా రాజ శ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ లో
O.S.NO. 368/2023
Devandla Sri Lakshmi ...Plaintiff
Vs
Devandla Ramanamma ...Defendant
NOTICE DEFENDANTS
To
Devandla Ramana, W/o. Late Audeiah, Aged about 70 years, Hindu, R/o. Althurthi Village, Podalakur Mandal, S.P.S.R. Nellore Dist.,
పై నెంబర్ వాది మీ మీద కుటుంబ ఆస్తి భాగ పంపకం కోరకు పై తెలిపిన కోర్ట్ లో మీ పై దావా దాఖలు చేసియున్నారు సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేదీ 25-08-2025కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగ గాని లేదా వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్ట్ లో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును
ఇట్లు
పిటిషనర్ తరపు న్యాయవాది
కందనూరు వెంకట కృష్ణయ్య B.A B.L
కందనూరు నితిన్ సాయి కృష్ణ B.A, L.L.B., (HONS),
అడ్వొకేట్స్ గూడూరు
సెల్ నంబర్:9440113977
తిరుపతి జిల్లా

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 201 / 2025
Meesala Sreelekha - Claimant
V/s
1. KSR Works and Transport,
Rep. by **Katluru Sudarsan Reddy**
and 2 others - Respondents
Notice
To,
R3. Vinod Rawat, S/o **Bhallu Rawat,** Driver of the Lorry bearing Reg. No.AP-39-UM-9516, residing at Pahadi Village, Sihawal Taluk, Sidhi District, Madhya Pradesh-486 331.
పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే13-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎస్.నరసింహమూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్.శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 200 / 2025
Thirunavalli Kavitha - Claimant
V/s
1. KSR Works and Transport,
Rep. by **Katluru Sudarsan Reddy**
and 2 others - Respondents
Notice
To,
R3. Vinod Rawat, S/o **Bhallu Rawat,** Driver of the Lorry bearing Reg. No.AP-39-UM-9516, residing at Pahadi Village, Sihawal Taluk, Sidhi District, Madhya Pradesh-486 331.
పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే13-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎస్.నరసింహమూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్.శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The Principal Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 199 / 2025
Gudladana Sreenivasa Rao - Claimant
V/s
1. KSR Works and Transport,
Rep. by **Katluru Sudarsan Reddy**
and 2 others - Respondents
Notice
To,
R3. Vinod Rawat, S/o **Bhallu Rawat,** Driver of the Lorry bearing Reg. No.AP-39-UM-9516, residing at Pahadi Village, Sihawal Taluk, Sidhi District, Madhya Pradesh-486 331.
పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే13-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎస్.నరసింహమూర్తి, బి.కాం., బి.ఎల్.,
ఎస్.శ్రీధర్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In The Court of The Principal District Judge : Nellore.
G.O.P.No. 402 / 2025
(In the matter of the Estate of the minors **Shaik Sami and Shaik Misbah,** who are Son and Daughter of Late **Shaik Mujavuddeen,** Muslim, aged about 9 years and 5 years respectively) presently R/o Masid Street, Kodavaluru Mandal, North Rajupalem-524366, SPSR Nellore District.)
(Permission to sell the property of the minors)
Shaik Sana, W/o Late **Shaik Mujavuddeen,** Muslim, aged about 31 years R/o Masid Street, Kodavaluru Mandal, North Rajupalem-524366, SPSR Nellore District. - Petitioner
Vs
Nil - Respondent
జనరల్ నోటీసు
పై నెంబరున పిటిషనరుకు కుమారుడైన **Shaik Sami** మరియు కుమార్తె అయిన **Shaik Misbah** మైనర్లు అయినందున, మైనర్లకు తమ తండ్రి గారైన షేక్.ముజావుద్దీన్ గారి తదనంతరం సంక్రమించిన ఈక్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో మైనర్లు భాగమును ఇతరులకు విక్రయించుటకు అనుమతి కోరుతూ మైనర్లుకు తల్లిగారు /గార్డియన్ అయిన పై పిటిషనరు పై తెలిపిన కోర్టులో G.O.P.No. 402 / 2025 ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే14-08-2025ది** న ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.
SCHEDULE
SPSR Nellore District, Nellore Registration District, Kodavalur Mandal, Kodavalur Panchayat, Kodavalur Village, Survey No.368-1A1 an extent of Ac.1.07 cents of land along with others land was laid into layout plan plots, in plot No.12 an extent of 38.20 ankanams of site, in it on the northen side an extent of 20 ankanams of site within the following boundaries: **East :** Site in Plot No.25, **South :** Site of Shaik Jainullabdin, **West :** Layout Road, **North :** Layout Road, Within the above said boundaries an extent of 20 ankanams or 160 sq yds of site therein with all easementary rights.
కె.నగేష్, బి.కాం., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

నెల్లూరు 3వ అదనపు జిల్లా కోర్టులో
E.P.No. 776/2022
O.S.No. 119/2009
మల్లు గిరిధర్ రెడ్డి - డిక్రీ హోల్డరు
Vs
బండా శివప్రసాద్ రెడ్డి - జడ్జిమెంట్ డెట్టర్
వేలంప్రకటన
పై నంబరున డిక్రీ హోల్డరు తన డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు క్రింది షెడ్యూలు ఆస్తులను **తేది:18-08-2025 న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 5.00 గంటల** మధ్య పై కోర్టులో కోర్టు వారిచే బహిరంగ వేలము వేయబడును. ఆసక్తి గలవారు సదరు వేలం పాటలో పాల్గొనవచ్చును.
ఆస్తిషెడ్యూలు
Item No.1: Nellore Registration District - Nellore Sub Registration, Nellore City, Kothuru Panchayat, Maheswarinagar, Comprised in Sy.No:183, Nellore Bit-1, Plot No.25, Extent of 48 Ankanams and 44 Sq.ft Vacant Site, **Bounded by East:** Layout Road of 70 Feet, **South:** Nellore-Mulumudi Road of 50 Feet, **West:** The Balance of site in this plot of 70 feet and **North:** Plot No 26 of 50 feet.
DHR's Value : **Rs.22,00,000/-**
Field Assstant Value : **Rs.58,00,000/-**
Market Value : **Rs.31,77,644/-**
Item No.2: Building having the name of **Hotel Manasi and Manasi Bar and Restaurant** in Plot No.4 in Ward No.16-2 with D.No.281 Gandhi Nagar with assessment No.19884/38356 consisting of 67 ankanams and 64 sq. feet of site situated in S.Nos. 1576/473, 1576/475 corresponding to C.A.S.No.257/1-A with RCC construction of 2400 sq feet in the gorund floor, 2400 sq feet of terraced building with RCC construction in a 1st floor, 2400 sq. feet of terraced building in a 2nd floor, 2400 sq. feet of building with RCC construction in the 3rd floor along with doors, doore frames, windows, almaras ect., and electrical fittings, current meters bearing HSC.No.829013821, 088797 transformer deposits, latrine, bathrooms, bore well and motor etc., along with easements relating there to within the following boundaries. **East** : Road, **South** : Compound wall belonging to this building along with the house of kavali Sesha Reddy, **West:** Compund wall of this building along with Municipal Park, **North** : Compound wall of this building along the building constructed by the Municipality.
1/4 th (25%) share in this property
DHR's Value : **Rs.22,00,000/-**
Amin Value : **Rs.35,12,500/-**
Market value **Rs.80,31,184/-**
Date of Auction : 18-08-2025
K.Raghunatha Reddy, B.com., B.L.,
P.Harshavardhan Reddy, B.A., B.L.,
Advocates for Dhr, 4th Main,
Ramamurthy Nagar, Nellore-524003..
Cell No: 99636 52426, 94402 42656